


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 డిసెంబర్ 2024 11 పేజీలు


### సీఎం కప్ పోటీలతో
# వెలుగులోకి క్రీడాకారులు

- జిల్లా క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలి
- సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వేలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని (మిగతా 2లో)

### 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల
# దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా (మిగతా 2లో)



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 2 పరీక్షలు..

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిపి ఏం.శ్రీనివాస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆదివారం సోమవారం రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా (మిగతా 2లో)



### ప్రజావాణి దరఖాస్తులకు
# సత్వర పరిష్కార మార్గం చూపాలి

- ప్రజావాణి ఫిర్యాదులు17
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, (మిగతా 2లో)

# భక్తులతో రాజన్న క్షేత్రం కిటకిట

**సూర్య వేములవాడ**

2లో





# గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం అందుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం (మిగతా 2లో)



# సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు

(మొదటి పేజి తరువాయి)

వెలిగించి, గాలిలో బేలూన్ లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాల న్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించారు. కోకో క్రీడాకారులను పరిచయం చేసుకొని కోకో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, ఒలంపిక్ సంఘం అధ్యక్షులు నందెలి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్ సారయ్య వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు కోచులు మేనేజర్లు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి వేటలో విగత జీవులు..?

## - గల్ఫ్(దుబాయ్)లో రోడ్డు ప్రమాదం - పలువురు మృతి,తీవ్ర గాయాలు

సూర్య,రాయికల్

బ్రతుకుదేరువు కోసం ఉన్న ఊరిని కన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి,కట్టుకున్న ఆలిని కని పెంచిన పిల్లా పాపాలను వదిలి ఉన్న ఊరిలో ఉపాధి కరువై గల్ఫ్ బాట పట్టిన మృత్యు ఒడి తప్పలేదు.ఉపాధి నిమిత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల సిరిసిల్ల అలాగే నిజామాబాద్ జిల్లా వ్యక్తులు గల్ఫ్ (దుబాయ్) దేశం వెళ్లారు. కాగా ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు బోర్లపడడంతో పలువురు మృతి చెందగా, మరికొందరు తీవ్రగాయాల పాలయ్యారు. గల్ఫ్ లో ఉన్న ప్రభాస్ భారతీయుల సమాచారం మేరకు దుబాయ్ దేశంలోని ప్రఖ్యాతిగాంచిన ధర్వేశ్ కంపెనీ బస్సు అజుమాన్ నుండి 75 మందితో సహ బయలుదేరిన బస్సు కృప ఖాన్ చేరుకోగా, మార్గమధ్యంలో రౌండప్ బోర్డు దగ్గర అకస్మాత్తుగా బ్రేక్లు ఫేలు కావడంతో బస్సు బోల్తా పడి పలువురు అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యినట్లు కంపెనీలో పని చేస్తున్న వ్యక్తులు తెలిపారు. బస్సు బోర్ల పడి దాదాపు పదిమందికి పైగా మృతి చెందినట్లు సమాచారం.అలాగే బస్సులో ప్రయాణిస్తున్న మరి కొంతమంది తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దుబాయ్ కుర్రాఖాన్ పోలీస్ సహాయక చర్యలు చేపట్టిందని,వాళ్ళ ఐడి కార్డులు కూడా తీసుకొని వాళ్ల కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేస్తున్నట్లు అక్కడి మన భారతీయులు తెలిపారు.







# భక్తులతో రాజన్న క్షేత్రం కిటకిట

సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుండే భక్తులుఆలయానికి చేరుకొనితల నీలాలుసమర్పించుకున్నారు. ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి,రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచియుండి స్వామివారి దర్శనం చేసుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులుఏర్పాట్లు చేశారు. సుమారు 44,859 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ

సూర్య ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సోమవారం 307 బాలికలకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజన్న స్పెషల్ ఆఫీసర్ రజిత ఎంఈఓ మధు సమక్షంలో విద్యార్థినిలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎల్ఎండి కాలనీలో టీఎన్జీవోల సమావేశం

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎల్. యం.డి కాలనీ లో గల వేంకటేశ్వర కళ్యాణ మండపం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు మరియు రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గం రవీందర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి , %+%.రమేష్, సరిత, రాజేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు హర్మిందర్ సింగ్ పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం లో టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమా నికి సభ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పుప్పాల అశోక్ రెడ్డి, ధన లక్ష్మి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి,కె.శ్రీనివాస్, అజ్గర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, పవిత్ర,సరస్వతి, లావణ్య,నాగరాజు, లక్మయ్య, రాజమల్లు కార్యవర్గ సభ్యులు,ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.అనంతరం కార్యవర్గ సమావేశం లో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ గురించి, బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యులు స్థానం లో నూతన కార్యవర్గం నియామకం మరియు టీఎన్జీవోల సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగిందని తెలిపారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్కు సన్మానం

సూర్య ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బదిలీపై వెళ్లిన డాక్టర్ స్థానంలో కొత్తగా వచ్చిన డాక్టర్ అనిల్ కుమార్ ను ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ హరీష్ సిహెచ్ఓ రాజేందర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలత ఫార్మసిస్టు నరేష్ సిహెచ్ఓ మౌనిక తదితరులు డాక్టర్ ను స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా సన్మానించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 2 పరీక్షలు..

(మొదటి పేజి తరువాయి)

ముగిసాయి. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటుచేసిన 66 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు పలు పరీక్ష కేంద్రాలను సిపి తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు.అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతించినట్లు,కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది తో ప్రశాంత వాతావరణంలో పరీక్ష మిగిసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జవాబు పత్రాల ను స్ట్రాంగ్ రూం కు తరలించేవరకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

(మొదటి పేజి తరువాయి)

వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధు సుధన్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజి తరువాయి)

నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని సర్వే ప్రక్రియ ప్రాణాళిక బద్దంగా 25 లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఈనెల 27న ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తాం

**- సర్పంచ్ల జే ఏ సీ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో మాజీ సర్పంచుల పెండింగ్ వేతనాలపై ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాకపోవడంతో ఈ నెల 27 నుండి ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తున్నట్లు తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కనపల్లి కరుణాకర్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కనపల్లి కరుణాకర్ జిల్లా అధ్యక్షుడు దమ్మ అంజయ్యలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేసిన సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ప్రతిపక్ష, అధికారపక్ష ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు.శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను పార్టీలకతీతంగా విడుదల చేయాలని మాట్లాడిన ఎమ్మెల్యేలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఏ పార్టీకి చెందినవారు కాదన్నారు. సర్పంచులపై వ్యతిరేకంగా మాట్లాడితే గ్రామాలలో ఎమ్మెల్యేలను తిరనియకుండా అడ్డుకుంటామన్నారు.సర్పంచుల పై ఇంత నిర్లక్ష్యం తగదు అన్నారు.పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. తాము నిర్వహించబోయే ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు వారు ప్రకటిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు చాకలి రమేష్, కార్యదర్శులు గున్నాల లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, చిట్నేని సరిత, ఆరె మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

**- శిక్షలతోనే సమాజంలో మార్పు**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పై కేసులో నిందితులకి శిక్ష పడడంలో కృషిచేసిన పి పి శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్సై రవీంద్రనాయుడు,కోర్టు కానిస్టేబుల్, శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# యువత ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలి

**- తహసీల్దార్ ఎం ఏ. ఫారుఖ్**

**సూర్య.ఇల్లంతకుంట**



యువత ఉపాధికి మార్గాలు ఎంచుకోని, అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం ఏ ఫరూక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన వడ్డీక అనీల్ రెడ్డి శ్రీ మల్లీఖార్జున డిజిటల్ సర్వీసెస్ను ఏర్పాటు చేసుకోగా, తహసీల్దార్ చేతుల మీదుగా ప్రారభించా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకట్, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్,గుర్రాల మోహన్, పైడి రాజు, న్యాలం చందు, కృష్ణకాంత్, గిర్దవర్ షఫీయుద్దీన్, విఆర్ఓ సింగారెడ్డి, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం నాటి ప్రజావాణిలో అన్ని శాఖలకు కలిపి 79 దరఖాస్తుల అందాయి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోడెలపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

**సూర్య వేములవాడ:**

శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల విషయంలో, కోడెలపై నిర్లక్ష్యం వహించిన ఈవో, అధికారులపై చర్యలు తీసుకోవాలనిబీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడి కోడెలను గోవధశాలకు అమ్ముకున్న మాదాసు రాంబాబు అనే వ్యక్తిపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే కానీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడి దేవాలయ పవిత్రతను భక్తుల మనోభావా లను దెబ్బతీసి అతనికి సహకరించిన అధికారులపై ప్రభుత్వం ఇప్పటివ రకు చర్యలు తీసుకోకపోవడం, ఎలాంటి విచారణ జరగడం లేదన్నారు. దేవాదాయ శాఖ పూర్తిగా దేవాలయం పట్ల స్వామి వారి కోడెల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దీనిలో భాగంగా నిర్లక్ష్యం వహించి నిబంధనలకు విరుద్ధంగా స్వామివారి కోడేలు కబేలాలకు తరలి వెళ్ళడానికి కారణమైనటువంటి దేవాలయ ఈవో, అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థినిలను ప్రశంసించిన సాహిత్యకారులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అంబేద్కర్ నగర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలు చిప్ప మేఘన, సిరిమల్ల అక్షయ శ్రీ, గడదాసు అక్షిత,పండుగ వైష్ణవి అనే విద్యార్థులు గత సంవత్సరం రంగినేని ట్రస్ట్ వారు నిర్వహించిన కార్యాశాలలో పాల్గొని రాసిన కథలకు ఎంపికై రంగినేని ట్రస్ట్ వారు ముద్రించిన కతల తోట పుస్తకంలో ముద్రించబడ్డాయి.ఈ సందర్భంగా రంగినేని ట్రస్ట్ లో జరిగిన పిల్లల పండుగ కార్యక్రమంలో ఈ పుస్తకం ఆవిష్కరించబడి పలువురు సాహిత్యకారుల ప్రశంసలు అభినందనలు చూరగొన్నాయి.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ ఆకునూరి విజయనిర్మల బాలరాజు పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.కథా రచన వల్ల పిల్లల్లో అంతర్గత నైపుణ్యాలతో పాటూ నైతిక విలువలు పెంపొందుతాయని సందేశ మిస్తూ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

# చిన్నారిపై హెూంగార్డు ఆప్యాయత

**సూర్య వేములవాడ**



వేములవాడ పరిధిలోని ధార్మిక డిగ్రీ కళాశాలలో సోమవారం గ్రూప్-2 పరీ క్ష రాయడానికి ఓ మహిళ అభ్యర్థి తన రెండు నెలల పాపాతో వచ్చారు. తల్లి పరీక్ష రాయడానికి పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు నాయనమ్మకు పాపను అప్పగించింది. పాప ఏడవడంతో అక్క డే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ షాహనాజ్ గమనించి, పాపని ఎత్తుకొని ఆడించి ఆప్యాయతను చాటుకుంది.

# ఇంటర్ స్కూల్ పోటీల్లో ప్రతిభ చాటిన "కేరళ మోడల్" విద్యార్థులు

**సూర్య. ఇల్లంతకుంట**



ట్రినిటీ విద్యా సంస్థ మంచిర్యాల వారు చల్లూర్ గ్రామంలో నిర్వహించిన ఇంట ర్ స్కూల్ పోటీల లో మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఉత్త మ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణ కుమార్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పతకాలు అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆటల ద్వారా విద్యార్థులలో ఆరోగ్యం, ప్రతిభను ప్రదర్శన, ఆత్మవిశ్వాసం, పట్టుదలలను ప్రోత్సహిస్తాయన్నారు. విద్యార్థుల జీవితంలో, విద్యావేత్తలకు భవిష్యత్తు కోసం సిద్ధం కావడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బిన్సీ, బాలకృష్ణ, నిరంజన్, బిజూ,ఘనీ,ఏబీన్,మహేందర్, రాజేందర్లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్లను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్కింగ్ చేసి ఉన్న ఐదు కారులను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన సిరిసిల్లాలో చోటుచేసుకుంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాత్రిపూట పార్కింగ్ చేసి ఉన్న ఎనిమిది కార్లలో నాలుగు కార్లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పెద్ద బండరాలను వేసి అద్దాలను,డోర్లను ధ్వంసం చేశారు.ఇది ఆకతాయిల పనేనని అనుకుంటున్నారు.కారు యజమానులు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మాయ మాటలు చెప్పి బంగారం ఎత్తుకెళ్ళినా వ్యక్తి అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**

మాయ మాటలు చెప్పి బంగారం వెండి వస్తువులు ఎత్తుకెళ్లిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం బిరయ్య ఆదివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని తన కూతురు దగ్గరికి వచ్చి తిరిగి వెళుతుండగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ఎక్స్ రోడ్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన దండుగుల ఏ అలాకుంట సాయిలు అనే వ్యక్తి చిందం బిరయ్య దగ్గరకు వెళ్లి తన భార్య ఆరోగ్యం బాగాలేదని అడవిలో పెరిగే మోతుకు ఉడుగు దంతే చెట్ల వేర్లు కావాలని మాయ మాటలు చెప్పి ఆటో మాట్లాడుకొని గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి మోసపూరిత మాయమాటలు చెప్పి చెట్ల వేర్లు తెచ్చేటప్పుడు శరీరంపై ఎలాంటి బంగారు వెండి వస్తువులు ఉండకూడదని చెప్పి రెండు చెవి పోగులు ముప్పావుతులం వెండి కడియాలు 20తులాలు తీసి అడవిలోకి వెళ్ళగానే అలకుంట సాయిలు వాటిని ఎత్తుకొని పారిపోయాడని చిందం బిరయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు చాకచక్యంగా 24 గంటల్లోపే నేరస్తుడిని పట్టుకొని దొంగిలించిన బంగారు వెండి వస్తువులను రికవరీ చేసినట్లు ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పూరడీ మల్లికార్జున్ తల్లి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ ఛైర్మన్ బండ నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచులు కెందే గంగాధర్, మంతెన సంతోష్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు చీటి సంధ్య, నాయకులు మామిడాల ప్రభాకర్, షేక్ యూసఫ్, దొంతరవేని శ్రీనివాస్ గౌడ్ పల్లం నర్సయ్య, శివతేజ రావు తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 17 డిసెంబర్ 2024



# నాలుగు కోట్ల ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పేర్లు, రూపాలను మార్చడంపైనే సీఎం రేవంత్ దృష్టి
- రామగిరి గడ్డపైనే త్వరలో తెలంగాణ వీరవనిత విగ్రహం
- ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా శంఖుస్థాపనకు ఏర్పాట్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీసిందని, మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ ఆరోపించారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చిన రామగిరి గడ్డ మీద నుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు, రూపాలను మార్చుడం పైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని



అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్ధతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన రామగిరి గడ్డపై తెలంగాణ వీర వనిత విగ్రహా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా త్వరలో విగ్రహ ఆవిష్కరణకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానప్పుడు ఒక తీరు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక తీరుగా వ్యవహరిస్తోందని, సింగరేణి కార్మికులను సైతం వంచించి మోసం చేసిందన్నారు. సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ముందుకు నడుస్తోందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు మ్యాదరవేణి కుమార్, కాపురబోయిన భాస్కర్, ధర్మల సంపత్, రొడ్డ శ్రీనివాస్, దేవ శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య, గాజుల ప్రసాద్, అసం తిరుపతి, దామెర శ్రీనివాస్, మారగోని కుమారస్వామి, నిమ్మల చంటి, దాసరి మల్లేష్, రాసకోండ లక్ష్మణ్, బాద్రపు ప్రశాంత్, ఇక్బాల్ పాల్గోన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- శరణు ఘోషతో మారుమోగిన ప్రాంగణం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లోని పాండవుల గుట్ట సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించబోయే స్థలంలో అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురు స్వామి నేతృత్వంలో అయ్యప్ప మహా దివ్య పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామికి అష్టాదశ కలశాలతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.పడిపూజ మహోత్సవానికి మండల అయ్యప్ప స్వాముల తో పాటు నియోజక వర్గం లోని అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. స్వామియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది.18 మెట్లను పూలతో అలంకరించి కర్పూర దీపాలు వెలిగించి పడి పూజ చేశారు.ఈ పూజ వేడుకల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ లు వంగల తిరుపతి రెడ్డి, లంక సదయ్య,గంట రాములు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.ఆలయ నిర్మాణానికి విరరాలు ఆదించిన దాతలను అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు అయ్యప్పస్వామిలు,మహిళలు తదితరులు ఉన్నారు.

## ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలకు సింగరేణి నుంచి రెండు జట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆల్ ఇండియా రెస్క్యూ కాంపిటీషన్ పోటీలకు సింగరేణి సంస్థ నుంచి రెండు జట్లు పాల్గొంటున్నాయి. దేశంలోని బొగ్గు గనులు మెటల్ కంపెనీల మధ్య ప్రతి సంవత్సరం జరిగే ఆలిండియా రెస్క్యూ కాంపిటీషన్ పోటీలకు సింగరేణి సంస్థ రెండు జట్లను పంపించింది. ఝార్ఖండ్ రాష్ట్రంలోని దన్బార్ పట్టణంలో బిసీసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం ఆల్ ఇండియా రెస్క్యూ కి కాంపిటేషన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తారు. దేశంలోని మెటల్ అండ్ బొగ్గు గనులకు చెందిన 32 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 5 మహిళా జట్టు కూడా పాల్గొన్నాయి. సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కాంరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెస్ట్ సూపర్డెంట్ బింగి మాధవరావు, టీం మేనేజర్లు మూర్తి,రాజేందర్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు. సింగరేణి గ్రూప్ 'ఏ' జట్టుకు కెప్టెన్ గా కేకే ఓపెన్ కాస్ట్ హెడ్ ఓవర్ మెన్ గణేష్ రామన్ తో పాటు ఏడుగురు సభ్యులు, గ్రూప్ 'బి' జట్టుకు అడ్రియాల గని సీనియర్ అండర్ మేనేజర్ అనిల్ కుమార్ తో పాటు ఏడుగురు సభ్యులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ పోటీలలో ఫస్ట్ ఎయిడ్, బ్రీతింగ్ ఆపరేటర్ టెస్టింగ్, రిలే ఎక్సర్సైజులు, థియరి టెస్ట్, రెస్క్యూ రికవరీ టెస్ట్ లు నిర్వహిస్తారు. వీటికి గాను 1050 మార్కులు ఉంటాయి. ఇందులో ఎక్కువ మార్కులు సాధించిన వారిని విజేతలుగా ప్రకటిస్తారు. ధన్ బాద్ కు చెందిన డీజీఎంఎస్ శ్యామ్ మిశ్రా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. రెస్క్యూ కాంపిటీషన్ పోటీలలో పాల్గొంటున్న వారు తమ సత్తాను చాటి విజేతలుగా నిలవాలని సంస్థ సీఅండ్ఎండీ నునావత్ బలరాం నాయక్,డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్యనారాయణ రావులు ఆకాంక్షించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన అనుముల లక్ష్మి ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, నగదు అందజేసి సంతాపం వ్యక్తం చేసి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట తాండ్ర సురేష్, మంతెన రామస్వామి, తాండ్ర రాకేష్, గాజుల అన్వేష్, గడ్డం రాజేష్, సునీల్, వేణు, అంజి, శ్రీకాంత్, భూమయ్య, దేవరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా కార్మికులకు పాత బట్టలను పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని ఎల్ ఎం ఎన్ ఇటుక బట్టీలలో పెద్దపల్లి పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్ ఇటుక బట్టి కార్మికులకు పాత బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎల్ఎంఎన్ బట్టిలలో బట్టలు డొనేట్ చేయడం చాలా ఆనందంగా ఉందని, మీరు కూడా మీ ఇళ్లలో సైదులు మీకు సరిపోకుండా పక్కకు పడేస్తూ ఉంటారు. అలా పడేయకుండా ఇలాంటి ఒడిస్సా కార్మికులకు డొనేట్ చేయడం చాలా బాగుంటుందని చాలా ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఎవరైనా ఇంటివద్ద బట్టలు ఉండి ఉంటే మమ్ములను సంప్రదించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గత రెండు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. రెండో రోజున ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 482 మంది హాజరు కాగా 450 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అలాగే ప్రత్యేక పరిశీలకులు సురేష్ పరీక్ష నిర్వహణను తిలకించారు. మంథని సీఐ బి.రాజు, రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. అంగవైకలురకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేసింది.

## సీఎం చిత్రపటాలను ఎంపీడీవోకు అందజేసిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను ఎంపీడీవో రామ్మోహన చారికి మాజీ ఎంపీపీ గుప్పగోని సారయ్య గౌడ్ అందజేశారు.మండలంలోని గ్రామపంచాయతీలలో ముఖ్యమంత్రి చిత్రపటం ఉండాలని ఎంపీడీవో ద్వారా గ్రామాలకు పంపిణీ చేయాలని కోరడం జరిగిందని సారయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య, మార్కెట్ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి బంగారు లావణ్య రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, రాణవేన క్రాంతి, సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ యాదవ సంఘం కమ్యూనిటీ భవ నంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. శిబిరాన్ని యాదవసంఘ నాయకులు ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లా డుతూ యాదవ సంఘ సభ్యులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటు లోకి తేవ డమే కాకుండా నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు బోసు తిరుపతి, జై కొమురయ్య, మాదాసి శివ, బి.సాయి శంకర్, ఎం.రవీందర్, జి.జగన్, కే తిరుపతి, మాదాసి రాజకుమార్, కటికి రెడ్డి హరీష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోడెల అవకతవకలపై ఎమ్మెల్యే అంతర్యమేంటో చెప్పాలి

## - సీఎం సభకు పెట్టిన రాజన్న సొమ్ము రికవరీ చేయాలి
## - ఆలయ అభివృద్ధి ప్రణాళికలు ప్రజలకు వివరించాలి
## - బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి ప్రణాళికలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలనిబిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజన్న కోడెలను కబేలాకు తరలించడం చాలా బాధాకరం అన్నారు.కోడెల విషయంలో భక్తుల, ప్రజల మనోభావాలు దెబ్బ తీశారని, ఆలయంలో ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేని ఆనవాయితీ రాజన్న సన్నిధిలో ఉందని,శివునికి అత్యంత ప్రీతికరమైన వాహనం నంది వాహనం, భక్తుల కోరికలు తీర్చుకునే ప్రక్రియలో కోడెను కట్టడం ఆనవాయితీ అని, దేశంలో ఎక్కడ ఇది లేదన్నారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసే కాంగ్రెస్ నాయకులు విషయంపై స్పందించాలని, రాజన్న ఆలయానికి ఏటా రూ. 119 కోట్లు వస్తే 22కోట్ల కోడే లతో వస్తున్నాయని తెలిపారు. ఆదాయంలో కేవలం రూ. 2కోట్లు మాత్రమే పోషణకు కోడెలకు కేటాయిస్తున్నారని, కోడెల పోషణను విస్మరించి రైతులకు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు.మే నెలలో కలెక్టర్ నేతృత్వంలో కమిటీ వేసి ఈవో కన్వీనర్‌గా జూన్‌లో కోడెలను పంపిణీ చేశారని, ఒక్కో రైతుకు రెండు కోడెలను పంపిణీ చేసి నియమ నిబంధనలు పెట్టారని, ఆ నిభందనలు బాగున్నా ఆచారనలో ఎందుకు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.గీసుకొండ పోలీస్ స్టేషన్ లో 33మంది రైతుల పేరుతో 66 కోడెలను ముగ్గురికి కేటాయించారని, విశ్వహిందూ పరిషత్ నాయకుల పిర్యాదు మేరకు మదాసి రాంబాబుతో ముగ్గురిని అరెస్టు చేశారని పేర్కొన్నారు.28కోడెలు కబేళాకు అమ్మడం చాలా బాధాకరం అని,66 కోడెలను ఎస్.ఆర్.ఆర్ గోశాలకు కేటాయిస్తే అందులో 26కోడెలను



తిరిగి రాజన్న గోషలకు తీసుకువచ్చారని, ఈ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచారన్నారు. మరి నిబంధనలు ఎందుకు పెట్టుకున్నారని, ఇంత జరిగినా వివిధ హొదాల్లో ఉన్న అధికారులు ఏమి చేశారని నిలదీశారు. 1734 కోడెలను రైతులకు ఇచ్చామని, వాటిపై విచారణ జరిపేలా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తామని చెప్పిన ఈవో ఎందుకు పిర్యాదు చేయలేదన్నారు.ఈ పరిణామం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని అభిప్రాయపడ్డారు.స్థానిక ఎంఎల్ఏ ఒత్తిడి వల్లే ఇవ్వలేదా అని ప్రశ్నించారు. చిటికి మాటికి స్పందించే ఎంఎల్ఏ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని, చర్యలు తీసుకోవడం లేదన్నారు.కోడెల విషయంలో ఎందుకు విచారణ చేయడం లేదని మండిపడ్డారు. లక్షల గోవులను పెంచుతున్న గోశాలల వద్దకి వెళ్లాలని, కేడెల క్షేమంపై ఆరా తీయాలని సూచించారు.ఖజానా కోసమే తప్ప కోడేలపై శ్రద్ధ లేదని, ఈ నెల 7వ తేదీన తప్పుడు వార్త అని మంత్రి సురేఖ సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేసిందని,సంతకాలు పోర్జరీ చేసిన ఎందుకు విచారణ చేపట్టడం లేదని, ఇందులో ఎమ్మెల్యే పాత్ర ఏమైనా వుందా అని దుయ్యబట్టారు.ఆలయ పాలనపై ఎమ్మెల్యేకు ఎంతో అనుభవం వుందని, మరి బాధ్యతగా గోవులను పోషించాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు.తూతూమంత్రంగా కమిటీ వేసి మమ అనిపించారు తప్పితే ఒరిగిందేమీ లేదన్నారు. కోడెల విషయంలో వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఎందుకు పిర్యాదు చేయలేదని, స్థానిక ఎంఎల్ఏ ఒత్తిడి మేరకే ఆలయ ఈవో పిర్యాదు చేయలేదా అని,భక్తుల విశ్వాసంతో ముడిపడి వున్న అంశం నేపథ్యంలో ఇప్పటికైనా కోడెలకు ప్రణాళిక బద్దంగా ఎలా పోషిస్తారనే అంశాన్ని తెలియజేగాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే 1734 కోడెలపై ఆది శ్రీనివాస్ స్పందించాలని, రాజన్న ఆలయ పాలనకు 14మంది సూపరిడెంట్లు ఉండాలని, వేలాది మంది భక్తులు వస్తే ఇక్కడికి సంపూర్ణమైన సేవలు భక్తులకు ఎందుకు అందివ్వడం లేదన్నారు.ఆదికి ఫొటోలు దిగడంలో వున్న శ్రద్ధ ఆలయ పాలనలో పనుల ఆచరణలో లేదని విమర్శించారు.ఇప్పటికే ఒత్తిడికి తట్టుకోలేక ఈవో సెలవుల్లో వెళ్ళిపోయారని, ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా సీఎం కార్యక్రమంలో బోజనాలకు 17లక్షలు కేటాయించారని, 32వేల రూపాయలు ఒక్కో ప్లేటుకు ఖర్చు చేయడం సిగ్గుచేటని, దీనిపై ఎంఎల్ఏ స్పందించాలన్నారు. ముఖ్యమంత్రిలు ఎంతో మంది వచ్చిన గతంలో ఈ అనవాయితీ లేదని, కాంగ్రెస్ పార్టీ పెట్టవలసిన 2కోట్లను ఆలయం నుండి పెట్టారని, భోజనం 32 కోట్లు ఎటు పోయాయని ప్రశ్నించారు. భక్తితో భక్తులు వేసిన డబ్బులు ఎవరి జేబులు చేరాయని, ప్రభుత్వం ఈ డబ్బులను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధికి 72కోట్లు తెచ్చిన అని చెబుతున్నారని, ఒక్క రూపాయి అయిన డిపాజిట్ అయిందో లేదో ప్రశ్నత్మకంగా మారిందన్నారు. డిపిఆర్ ప్రకారం ఆలయం అభివృద్ధి చెందుతుందని అంటున్నారని, మరి ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ప్రజలకు వివరించాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటిమాటికీ ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారని, మరి దీనిపై కూడా స్పందించాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి,జిల్లా అధ్యక్షులు ఆగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్, నరాల శేఖర్, చందు, జోగిని శంకర్, నాయకులు పొలాస నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించడానికి గ్రీవెన్స్ డే

### - గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకే గ్రీవెన్స్ డే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## జాకీర్ హుస్సేన్ మృతి తీరని లోటు

**సూర్య జగిత్యాల**

భారతీయ సంగీతంలో తబలా విద్వాంసుడుగా ప్రపంచానికి పరిచయం అయిన ప్రముఖ తబలా కళాకారుడు జాకీర్ హుస్సేన్ మృతి భారతీయ సినీ సంగీతానికి తీరని లోటని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. సోమవారం రోజున కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళా కారులు అతని కళా నైపుణ్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు, కళా కారులు అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, గాయకుడు అభి, రచయితలు మల్లిక్ తేజ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఎం ఈ వో లోకిని శ్రీనివాస్ విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం దుప్పట్లను సరఫరా చేయడంతో వాటిని విద్యార్థులకు అందించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రత్యేక చొరవతో పిల్లలకు వేడి నీటి సౌకర్యం కల్పిస్తూ రెండు గీజర్లను పాఠశాలకు అందజేశారు. అంతకుముందు ఎం ఈ వో పాఠశాల సరుకుల గది, వంట గది, డార్మాటరీ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి పి లావణ్య,ఉపాధ్యాయులు సంధ్యారాణి, రాధ, స్వప్న, అనిత తదితరులు ఉన్నారు.

## ముగిసిన ట్రినిటి ఇంటర్ స్కూల్ ఆటల పోటీలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ ఆటల పోటీలు ఏర్పాటు చేయగా సోమవారం ముగిశాయి. ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుగ్గా పాల్గొనగా ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ ఛాంపియన్‌గా ఇల్లంత కుంట కేరళ మోడల్ స్కూల్ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్, సెయింట్ పీటర్ టౌన్ షిప్ జోసెఫ్, ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ జాన్ థామస్, మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ కుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నివేశ స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కార్మిక వాడలైన బద్దం ఎల్లారెడ్డి నగర్, సుందరయ్య నగర్, ఇంద్రా నగర్, పద్మ నగర్, రాజీవ్ నగర్‌లో ప్రభు త్వం ఇచ్చిన నివేశస్థలాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలనీ బీవై నగర్ జండా చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాల క్రితం బివై నగర్ లో పేద ప్రజలకు నివేశ స్థలాలు ప్రభుత్వం అంటించింది అని తెలిపారు.ఇన్ని సంవత్సరాలు అయితున్న కూడా సిరిసిల్ల పట్టణంలో పేదలకు ఇచ్చినటువంటి నివేశ స్థలాలకు సొంత భూమి తరహా రిజిస్ట్రేషన్ హక్కులు లేకపోవడంతో ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ప్రజల అవసర నిమిత్తం ఇంటి నిర్మాణం చేసుకుంటాం అనుకుంటే సొంత భూమి కానందన ప్రభుత్వ భూమి కింద పరిగణించి ఎలాంటి రుణం ప్రభుత్వ బ్యాంకులు ఇవ్వడానికి ముందుకు రావడం లేదన్నారు. మున్సిపాల్ లో కౌన్సిలర్ తీర్మానాన్ని పరిగణంలోకి తీసుకొని ప్రజల కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే సొంత భూమి కింద రిజిస్ట్రేషన్ చేసుకుని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరిమల సత్యం, నక్క దేవదాస్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర

## ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణం అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఅన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,బన్న రాజేష్ జాగిలం భాస్కర్,ఎర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ

**సూర్య, చొప్పదండి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలకలు)చొపదండి పాఠశాలకు సిరిపురం రాజేందర్-రమ కొత్తపల్లి దంపతులు 28000 విలువగల సౌండ్ సిస్టంను వితరణ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఏర్పాటు చేసిన సమావేశములో దాత సిరిపురం రాజేందర్ విదార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీవారం విద్యార్థులకు ఏదైనా ఒక అంశం పై ప్రతి విద్యార్థితో మాట్లాడించాలని తద్వారా స్టేజ్ ఫియర్ పోయి లీడర్షిప్ క్వాలిటీస్ పెంపొందుతాయని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ అతిథులుగా హాజరైన మాజీ జడ్పిటీసి ఇప్పనపెల్లి సాంబయ్య మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తీరుణ్ణలైన విద్యార్థులకు ప్రతి సం.పాఠశాలలో జనవరి 26, రిపబ్లిక్ డే సందర్భంగా ప్రతి విదారికి 1000 చొప్పున 3000 రూపాయలు చెక్కును అందచేస్తానని తెలియచేసారు.ఈ సందర్భంగా సౌండ్ సిస్టం బహుకరించిన దాతలకు పాఠశాల ప్రదానోపాదాయులు జంగం శ్రీనివాస్, పాఠశాల ఉపాధాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో Another తిరుపతి,హెచ్ సి శ్రీ నివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బిసిల హక్కులను కాలరాలిస్తే మరో ఉద్యమం

## - రిజర్వేషన్ల సాధనకు సత్యాగ్రహ దీక్ష

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో జనాభాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ రిజర్వేషన్ శాతం తక్కువ ఉండడంతో బిసిలు నష్టపోతున్నారని, వారికున్న హక్కులను కాలరాలిస్తే మరో ఉద్యమం తప్పదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాబోయే పంచాయితీ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఒక రోజు సత్యాగ్రహ దీక్ష ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలకు పైగా అయినా ఇప్పటి వరకు బిసిలకు న్యాయం చేసే నాయకులు గానీ ప్రభుత్వం గానీ లేదని అన్నారు. బిసిలను కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసమే వాడుకుంటున్నారు తప్ప నిజంగా వారి ప్రయోజనాల కోసం ఇప్పటి వరకు కృషి చేసిన ప్రభుత్వాలు, పార్టీలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పార్టీలు ఎంతో కొంత లాభం చేయాలని ప్రయత్నించిన ఆశించినంత లేదని అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలకు బిసిలు గుర్తొస్తారని, ఎన్నికల



అంకం ముగిసిన తర్వాత బిసిల ఊసేత్తరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించిందని కానీ ఆ మాట ఆ పార్టీ అటకెక్కించిందని అన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం వల్లనే కుల గణన చేపట్టిందని, అధికారికంగా లేని గణన వల్ల సర్వే ప్రయోజనం ఉండదని, దానికి ఒక కమిషన్ ఉండాలని ఒత్తిడి చేయడం మూలంగానే డెడికేషన్ కమిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఇప్పటికైనా బిసిల వాటా రాజకీయంగా తమకు లభించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల కోసం వాగ్దానాలు చేసి బిసిలను మోసం చేస్తే బిసిలు సహించే స్థితిలో లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, దీని పైనే పంచాయతీరాజ్ ఎన్నికలకు వెళ్లాలని వారు డిమాండ్ చేశారు. బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒకరోజు సత్యాగ్రహ దీక్షకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు చిందం సునీత, పెరుమాళ్ళ సదానందం, వెన్నం రాజేందర్, కుడికాల భాస్కర్, మధుసూదన్, రాజ్ కుమార్, రామచంద్రం, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సొల్లు బాబు, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాస్, బీభగోని సురేష్, సంధ్యల వెంకన్న, కట్కూరి రాజేందర్, కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చందుపట్ల జనార్ధన్, వడ్లూరి వాసు, ఇమ్రాన్, కుమార్ యాదవ్, కుమార్ గౌడ్, కాసనగొని కిరణ్, కొండ్ర నరేష్, జింఖాల లక్ష్మణరావు, చింత శ్రీనివాస్, సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్, విడపు రాజు, అనురాగ్, ఇప్పకాయల సాగర్, సదానందం, కళాకారులు రామ్ రాజేశ్వర్, నవీన్ పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి 1.20 కోట్ల నిధులు మంజూరు

**- కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**సూర్య, చొప్పదండి**



మండల పరిధిలోని కాట్నపల్లి నుండి రామడుగు మండలం మోతె బ్రిడ్జి వరకు గల ఎస్ఆర్ఎస్పి కెనాల్ పైన బీటి రోడ్డు నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచనల మేరకు కరీంనగర్ సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 1.20 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈరోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్ళడానికి సులభతరం అవ్వడంతో పాటు నిత్యం పనిమీద వెళ్లేవారికి, విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన సూడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొళ్ళాల క్రిష్ణహరి, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో 2025 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ విడుదల

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగరంలో 2025 ఆంగ్ల సంవత్సరము క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులు పురుమల్ల శ్రీనివాస్, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకార్యదర్శి కొండ గంగాధర్, కరినగర్ విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సభ్యులు ఉమ్మెంతుల రఘురాంరెడ్డి, తాటి రాజేశ్వరరావు, రాపర్తి శ్రీనివాస్, స్తంభంకాడి గంగాధర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## జక్కని సంజయ్‌కి సన్మానం

**సూర్య, హుజురాబాద్**



బిసి హక్కుల సాధన కోసం దీక్షలు, ఉద్యమాల ద్వారా కృషి చేస్తున్న బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కు పలువురు బిసి నాయకులు సోమవారం హుజురాబాద్‌లో ఘనంగా సన్మానించారు. బిసి నినాదాన్ని బలంగా ప్రజల్లో వినిపిస్తూ బిసి హక్కులపై ప్రభుత్వంతో పోరాడుతున్నందుకు పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ముక్కెర రాజు, కొలిపాక శ్రీనివాస్, భీమగోని సురేష్, చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, చిందం సునీత, బుర్ర కుమార్, విడపు అనురాగ్, మధుకర్ రావు, చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.


## సీఎం కప్ యోగా పోటీలు 21న

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 21న జిల్లాస్థాయి యోగ సీఎం కప్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు ఇట్టి విషయమును గమనించి ఎంపికైన యోగా క్రీడాకారులను ఈనెల 21న ఉదయం 9 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వారికి సంబంధించిన పత్రాలతో హాజరు కావలసిందిగా కోరినారు.

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి పట్టణానికి చెందిన పోరండ్ల ఉమారాణి – భాస్కర్ కుటుంబ సభ్యులు 18,116 రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, ఎన్నం శంకర్, చిల్ల సంతోష్ తదితరులు ఉన్నారు.

## గామా ఫౌండేషన్ పేదలకు ఆర్థిక భరోసా

**సూర్య, చొప్పదండి**



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గామ ఫౌండేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసాలో భాగంగా సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పొలు, చొప్పదండి మాజీ ఎంపీపీ కృష్ణ హరి ఆధ్వర్యంలో ఆహార భద్రత అందించారు. ఇందులో భాగంగా చొప్పదండిలో 30 కుటుంబాలకు నిత్యవసరకుల పంపిణీ, జీవన భృతి కింద 20 కుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఓ అనుమల్ల రాజు, ఎం సి ఓ దూస కైలాసపతి,ఎం సి వల్లాల మహేష్, ఎంసీఏ వల్లాల తార, ఎంసీఏ సిరిపురం ఆంజనేయులు, కళ్యాణ శ్రీనివాస్, దుస అనసూయ, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని స్కూటీ దగ్ధం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని వల్బాపూర్ బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు (టిఎస్ 03 ఈజెడ్ 99 13) అనే నెంబర్ గల స్కూటీకి నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధం అయ్యింది. ఆ స్కూటీ ఎవరిది అనేది కూడా మిస్టరీగా మారింది. సంఘటన స్థలానికి చేరుకున్న వీణవంక ఎస్ఐ తోట తిరుపతి ఘటనపై వివరాలు సేకరించి ఆరా తీస్తున్నారు. ఏదేమైనా అర్ధరాత్రి స్కూటీకి నిప్పు పెట్టడం, అది పూర్తిగా దగ్ధం కావడం పట్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## అయ్యప్ప దేవాలయ అన్నదానానికి విరాళం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి స్వాముల అన్నదానం కోసం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్‌లు సోమవారం ఆలయ కమిటీకి 50 వేల రూపాయల విరాళం అందజేశారు. గందె సాంబయ్య – వీరలక్ష్మి ల జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గుంటి శ్రీనివాస్, దురై రాజు, భారత ప్రభాకర్, పలువురు స్వాములు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ లో అవగాహన సదస్సులో పాల్గొన్న వీణవంక వాసి

**సూర్య, వీణవంక**



న్యూ ఢిల్లీలో అవగాహన సదస్సులో సోమవారం వీణవంక మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు ఎలవేణి సదయ్య పాల్గొన్నారు. మత్స్య గాంధీ మల్టీ స్టేట్ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య గాంధీ అభివృద్ధి కై ఇంటర్నేషనల్ కో– ఆపరేటివ్ ఆధ్వర్యంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి కొరకు సెంట్రల్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో అవగాహన సదస్సులకు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య గాంధీ స్టేట్ చైర్మన్ పులబోయిన భీమయ్య, ఎలవేణి సదయ్య, నాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్లకు జోహార్

**- విజయ్ దివాస్ సందర్భంగా సైనికులకు నివాళులు అర్పించిన అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య, కొత్తపల్లి**



1970 ఒకటవ సంవత్సరంలో యుద్ధంలో అసమాన త్యాగాలు నిరూపమానమైన ధైర్య, పరాక్రమలతో దేశానికి చారిత్రాత్మక విజయాన్ని అందించిన వీర జవాన్లకు జోహార్లు తెలియజేస్తున్నట్లు కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో జవాన్లు ఉగ్రవాదులతో, సంఘ విద్రోహశక్తులతో నిరంతరం పోరాటం చేస్తున్న గొప్ప వ్యక్తులు అని వారిని కొనియాడారు. వారి సేవలు దేశానికి చాలా గొప్పవి అని తెలిపారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గం విద్యాభివృద్ధికి కృషి చేస్తా

**-గంగాధర లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతి - రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**

గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్యమంత్రికి సోమవారం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గానికి గంగాధర కేంద్రంగా ఉన్నందున ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలను



చదువుకోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్టు తెలిపారు. గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో పాటు, చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందన్నారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కళాశాల ఏర్పాటుకు స్పందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ప్రగతి నివేదికలో అన్ని అసత్యాలే

**- నియోజకవర్గం అభివృద్ధిలో శూన్యం - కమిషన్ల కోసమే ఎమ్మెల్యే పాకులాట - ఎమ్మెల్యే పై రసమయి ఆరోపణలు**

**సూర్య - మానకొండూర్ :**

ఇటీవల మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గం అభివృద్ధిపై కై 360.02కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించానని విడుదల చేసిన ప్రగతి నివేదికలో అన్ని అసత్యలే ఉన్నాయని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆరోపించారు.సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో ఆయన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన మానకొండూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని రసమయి అన్నారు, ప్రగతి నివేదిక పేరుతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విడుదల చేసిన పత్రంలో అంతా అసత్యాలే ఉన్నాయని,



గతంలో పెండింగ్లో ఉన్న పనులు ఒక్కటి కూడా పూర్తి చేయలేదన్నారు.కొత్తగా ఏ మండలంలో ఎక్కడ నిధులు తీసుకురాలేదని, కేవలం కమిషన్ల కోసమే పాకులాడుతున్నాడని రసమయి విమర్శించారు. మానకొండూరు నియోజకవర్గంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా, కమిషన్ల దందానే కొనసాగుతుందని, అధికార పార్టీ నాయకులే అడ్డుకొని రెండు రోజులు ధర్నా చేసిన ఆ తర్వాత మళ్లీ ఏ విధంగా ఇసుక లారీలు నడుస్తున్నాయని ప్రశ్నించారు . కేవలం మీకు ముట్టని కమిషన్ల కోసమే కాంగ్రెస్ నాయకులు ధర్నాలకు దిగారా అంటూ మండిపడ్డారు .దీని వెనుక ఆంతర్యం ఏంటన్నారు. మాఫియాను, కమిషన్ల దందాను ఎండగడతామని రసమయి హెచ్చరించారు.గత ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులనే ప్రొసీడింగ్లను రద్దు చేయడమేనుక ఆంతర్యం ఏమిటి అని రసమయి ప్రశ్నించారు. గుగ్గిలాలలో విత్తనాలు ఫ్యాక్టరీ ఏర్పాట్లు వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో గ్రామస్తుల పక్షాన అడ్డుకుంటామని రసమయి హెచ్చరించారు. మీరు ఒక డాక్టర్ గా దానివల్ల ప్రజలకు ఏ మేర ప్రాణహాని ఉందో మీకు తెలిసినా కూడా అడ్డుకోకపోవడం ఏంటన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ పత్రికా సమావేశంలో సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం నాగరాజు,మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, నాయకులు దేవేందర్ రెడ్డి,నెల్లి మురళి, పిట్టల మధు,గుర్రం కిరణ్, గౌడ్,దండబోయిన శేఖర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,పురం అనిల్, తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటిరోజు 13,273 మంది హాజరయ్యారు. రెండో రోజు ఉదయం 12,930 మంది..



మధ్యాహ్నం 12,922 మంది పరీక్షలు రాశారు.తెల్లవారుజామున జెడ్పీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను రూట్ల వారీగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించారు.అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జి పవన్ కుమార్, డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ఐ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ సీలు తీశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి , సతీష్, కలెక్టరేట్ సూపరింటేడెంట్ కాళి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్..

**- 4 వేల ఐదు వందల లంచం తీసుకుంటూ చిక్కిన ఆఫీసోద్దీన్..**

**సూర్య మెట్‌పల్లి:-**

ఓ రైతు నుండి 4 వేల ఐదు వందల రూపాయలు లంచం తీసుకుంటూ డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈ సంఘటన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో సోమవారం జరిగింది. ఏసీబీ డిఎస్పి వి.వి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం. రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన మామిడి రైతు పల్లపు నరేష్ కథలాపూర్ మండలం నుండి మామిడి చెక్క తీసుకువెళ్లేందుకు ఆన్ లైన్ లో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నడు. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పై సంతకం చేసేందుకు డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ మహ్మద్ ఆఫీసోద్దీన్ ను రైతు నరేష్ కలవగా 10 వేల రూపాయలు లంచం అడగడంతో అంతా ఇచ్చుకోలేనని 5 వేల రూపాయలు ఇస్తాను అని మొదటగా ఆఫీసోద్దీన్ కు ముట్టచెప్పి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరగా మిగతా ఐదు వేల రూపాయలు ఇస్తేనే సర్టిఫికెట్ పై సంతకం పెడతానని ఫారెస్ట్ ఆఫీసర్ తేల్చి చెప్పడంతో నరేష్ 4 వేల ఐదు వందలు ఇస్తానని ఆఫీసర్ తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ లంచం



అడుగుతున్నాడని ఏసీబీ అధికారులకు నరేష్ ఫిర్యాదు చేయడంతో సోమవారం సాయంత్రం డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఆఫీసోద్దీన్ 4 వేల ఐదు వందలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి రమణ మూర్తి తెలిపారు. లంచం కచ్చితంగా ఇవ్వవలసిందేనని డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ తనను మానసికంగా వేధించాడని అందుకే ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నరేష్ తెలిపాడు.



## పొలాల్లో కొంగల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**

**పంట పొలాల్లో కొంగల సందడి కానవస్తుంది. రబీ పంట వేయడానికి సిద్ధమవుతున్న రైతులు పంట పొలాల్లో నారుమళ్లు పోయాగా, విత్తనాలు ఏరుకొని తినడానికి వందల కొంగలు పొలాల్లో కానవస్తున్న దృశ్యం 'సూర్య' కెమెరాకు చిక్కింది.**

**- పీవీరావు, సెంటినరీ కాలనీ**

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు .

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంతరనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా 35 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 10,907 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 10,496 మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 10,319 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.

## భార్య మృతికి కారణమైన భర్తకు పదేళ్ల జైలు

**సూర్య గంభీరావుపేట**



భార్య మృతికి కారణమైన భర్తకు సిరిసిల్ల కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధించింది. సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కడారి రాజశేఖర్ భార్య కడారి భాగ్యను 2-12-2020 న అనుమానంతో కొట్టగా దెబ్బల వలన భాగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12-12-2020 న ఆస్పత్రిలో మృతి చెందింది. ఈ సంఘట నపై అప్పటి ఎల్లారెడ్డిపేట సిఐ బన్సీలాల్ కేసు నమోదు చేసి రాజశేఖర్ ను రిమాండ్ కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ సీఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి శ్రీనివాస్ వాదించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితుడైన కడారి రాజశేఖర్ కి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.10 వేల రూపాయల జరిమాన విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్..

**- ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్..**

**సూర్య గంభీరావుపేట**




తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను పట్టుకున్నట్లు ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ పేర్కొన్నారు.సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంభీరావుపేట బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం రాత్రి తిరుగుతున్న అనంతపూర్ జిల్లా పుట్టపర్తి కి చెందిన బీరప్ప గారి హరీష్ అనే అంతరాష్ట్ర దొంగను ఎస్సై ఎల్ శ్రీకాంత్ అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ శివారులోని రేణుక వైన్స్ లో రెండు నెలల క్రితం షెటర్ పగలగొట్టి రూ. 10 వేల రూపాయలతో పాటు మద్యం బాటిల్లు ఎత్తుకెళ్లిన దొంగతనానికి సంబంధించి విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడని, అంతర రాష్ట్ర దొంగ బీరప్ప గారి హరీష్ ను అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

# పని గంటలలో వెనుకడుతే... సంస్థ నష్టాలలో పడుతుంది

**- నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి**

**- ఏపీఏ జీఎం కొప్పుల**



సూర్య, సెంటినరీ కాలనీ

పని గంటలలో ఉద్యోగులు వెనుకడుతే... సంస్థ నష్టాలలో పడుతుందని, పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజీఎం పోకూరి శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కాలేపు చంద్రశేఖర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇంచార్జ్ మేనేజర్ ఎం.రమేష్, సీనియర్ పీఓ ఎండీ మథిని హుస్సేన్,లట్టి.రవిచంద్ర, విక్రమ్, పిట్ సెక్రెటరీలు ఇప్ప.గంగాధర్, కొమురయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉన్న పెండింగ్ ఉద్యోగాలను పరిష్కరించాలి



సూర్య, సెంటినరీకాలనీ

సింగరేణి కంపెనీలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి. కేంద్ర మంత్రి బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని రామగిరి మండలం సెంటనరి కాలనీలో బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని లేనిపక్షంలో వీరందరిని తీసుకుని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరుని పట్టించుకోకపోవడం బాధాకరం గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి కి వచ్చాయి అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదు కుమారునికు లేక అల్లుడికి, కూతురికి ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది చేస్తూ ఉద్యోగం ఇవ్వడం లేదు మరియు లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళ్లు మాట వినలేదు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐ ఎన్ టి సి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదు వారి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిజెపి మొలుమూరి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుల వినతి



సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిలిపల్లెకు వెళ్లేదారిలో నూతలగుంట వద్ద గతంలో నిర్మించిన స్మశాన వాటిక నిరుపయోగంగా మారిందని దీనిని వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎంపీవో భాస్కర్కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడ పందుల నివాస కేంద్రంగా తయారై తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతుందని పేర్కొన్నారు. ఆ స్మశాన వాటిక అసంపూర్తితో ఉన్న కారణం చేత ప్రజలకు ఉపయోగంలోకి రాకపోవడం వలన అది చెత్త చెదారంతో మారిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో జంతు కళాభారాలను వేయడం వలన ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే తగు చర్యలను చేపట్టి అక్కడ చెత్తను తొలిగించి పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధోబి ఘాట్ నిర్మాణం జరిగిన ఉపయోగంలోకి లేకపోవడం వలన నిరుపయోగంగా తయారైందని దానిని కూడా ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నూతలకుంట మంచినీటి సరస్సుగానైనా కావాల్సిన ఏర్పాట్లను దాని నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపెట్టాల్సిందిగా, వైకుంఠధామం పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల రూపకల్పన వెంటనే చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు తోట రాజ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పూరడీ మల్లికార్జున్ తల్లి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యా ల దేవయ్య, ప్యాక్స్ ఛైర్మన్ బండ నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచులు కెందే గంగాధర్, మంతెన సంతోష్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు చీటి సంధ్య, నాయకులు మామిడాల ప్రభాకర్, షేక్ యూసఫ్, దొంతరవేని శ్రీనివాస్ గౌడ్ పల్లం నర్సయ్య, శివతేజ రావు ఉన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణి

సూర్య పెగడపల్లి

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు జిల్లా స్థాయిలో ఆడడానికి వెళుతున్న పెగడపల్లి మండల ప్రభుత్వ పాఠ శాల విద్యార్థి క్రీడాకా రులకు కాంగ్రెస్ నాయకులు చెట్ల కిషన్ 105 మంది విద్యార్థులకు 25 వేల విలువగల జెర్సీ టీషర్ట్స్ సోమవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కిషన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి దోహదపడడానికి కృషి చేస్తున్న దాతల సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం క్రీడా దుస్తులు అందజే సిన చెట్ల కిషన్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, బుర్ర రాములు గౌడ్, సందీ మల్లారెడ్డి, విజయ భాస్కర్, పూసాల తిరుప తి, కడారి తిరుపతి, చాట్ల ప్రశాంత్, వద్లూరి ప్రవీణ్ కుమార్, మందపల్లి అంజయ్య, ముదిగంటి పవన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మల్యాల ఎల్లయ్య, వంశీధర్ రావు, గర్వంద రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమె కళ్ళు సజీవం

సూర్య బీర్పూర్

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన బత్తిని పుష్ప (45) పై ఈ నెల 13న ఆమె భర్త శ్రీనివాస్ దాడి చేయడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించా రు. అయితే సర్జరీ సమయంలో గుండెపోటు రావడంతో పుష్ప ఆదివారం మృతి చెందింది. కాగా మృతురాలి సోదరి శ్రీలత పుష్ప కళ్ళను దానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. సోమవారం ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పుష్ప కళ్లను సేకరించి సర్టిఫికెట్ను మృతురాలి సోదరి శ్రీలతకు అందజేశారు. తన అక్క పుష్ప మరణించినా ఆమె కళ్ళు ఈ లోకాన్ని చూడాలనే ఉద్దేశంతో కళ్ళని దానమివ్వడానికి ముందుకు వచ్చినట్టు శ్రీలత తెలిపారు.

## వయోజన కేంద్రాల ఏర్పాటు

సూర్య జగిత్యాల

నిరక్షరాస్యులైన వయోజ నులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం కరీంనగర్ సీఎస్ఐ సంఘం సేవా భారత్ సాయంతో వయోజన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఈ కేంద్రాలను జగిత్యాల ఫాస్టేట్ చైర్మన్, జగిత్యాల సీఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రైట్ రేవా జీవరత్నం లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 25 గ్రామాల్లో నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ వయోజన కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పాస్టర్ జీవరత్నం సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18 న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

సూర్య, రాయికల్

రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వ హిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి, పురోహితులు వేణుగోపాలస్వామి, శ్రీకాంత్ తెలిపారు. 18వ తేదీ బుధవా రం సాయంత్రం పుణ్యావాచణం,19వ తేదీ గురువారం హెూమము, 20వ తేదీన ఉదయము హెూమము మధ్యా హ్నం 11 గంటలకు స్వామి వారి కళ్యాణము,అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

## నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

**- శిక్షలతోనే సమాజంలో మార్పు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సూర్య రాజన్న సిరిసిల్ల

జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తు ందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నా రు. పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తా రని సూచించారు. పై కేసులో నిందితులకి శిక్ష పడడంలో కృషిచేసిన పి పి శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్సై రవీంద్రనాయుడు,కోర్టు కానిస్టేబుల్, శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## యువత ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలి

**- తహసీల్దార్ ఎం ఏ. ఫారుఖ్**


సూర్య,ఇల్లంతకుంట

యువత ఉపాధికి మార్గాలు ఎంచు కోని, అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం ఏ ఫరూక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన వడ్డీక అనీల్ రెడ్డి శ్రీ మల్లీఖార్జున డిజిటల్ సర్వీసెస్ను ఏర్పాటు చేసుకోగా, తహసీల్దార్ చేతుల మీదుగా ప్రారభించా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటేష్, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్,గుర్రాల మోహన్, పైడి రాజు, న్యాలం చందు, కృష్ణకాంత్, గిర్దవర్ షఫీయుద్దీన్, విఆర్ఓ సింగారెడ్డి, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక యోగ్యమైన ఆచరణకు చిరునామా కొత్త నంబయ్య

అంకితభావంతో చేసే ఏ కార్యమైనా సఫలీకృతం అవుతుంది. అది ప్రజాప్రయోజన కరమైనపుడు చరిత్రలో నిలిచిపోతుంది. వృత్తిలో ప్రవృత్తిలో తాను అనుకున్న పనిని అనుకున్న విధంగా చేసి విజయం సాధించి పదిమందికి ఉపయోగపడేట్లు సేవలు అందించిన స్వర్గీయ కొత్త నంబయ్య ఉత్తమమైన పరిశ్రమ కూడా తనను చరిత్రలో స్థిర పడి పోయేటట్లు చేసింది. కాంట్రాక్టరు గా అభివృద్ధి పనులు చేయడమే కాకుండా సామాజిక,ఆధ్యాత్మిక సేవపరునిగా తన వంతు పాత్ర పోషించిన నంబయ్య గారి ఏడవ వర్ధంతి సందర్భంగా... కరీంనగర్ జిల్లా మల్యాపూర్ గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో కొత్త మల్లమ్మ – లక్ష్మయ్య దంపతులకు 1945లో జన్మించిన కొత్త నంబయ్య జీవితం ఒక బాలకార్మికుడిగా మొదలై కొత్తపల్లి జడ్పీ హైస్కూల్ లో సాగిన విద్యాభ్యాస జీవితం తరువాత ఎందరో కార్మికులకు ఉపాధినిచ్చే గుత్తేదారుగా మారింది.





తలపెట్టిన మాస్టర్

కాంట్రాక్టర్ వృత్తిని కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా ఒక సామాజిక యోగ్యమైన సంకల్పంతో కొనసాగించిన వారి శ్రమ,ఆలోచనలతో రూపు దాల్చిన అభివృద్ధి నిర్మాణాలు,ప్రగతి ప్రణాళికలు నేడు కరీంనగర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నవి. కరీంనగర్ మున్సిపాలిటీ గా అభివృద్ధి వైపు తొలి అడుగులు వేస్తున్న తొలినాళ్లలో తక్కువ మంది గుత్తేదార్లతో నిర్మాణాలు సాగుతున్న సమయంలో యువకుడిగా తన ఆలోచన విధానంతో, పని మీద ఉన్న చిత్తశుద్ధితో పట్టణ అభివృద్ధి కోసం శ్రమించడం మొదలు పెట్టాడు. అప్పటి పాలకవర్గం



ప్లాన్ రూపకల్పనలో అధికారులకు,పాలక వర్గానికి సూచనలు ఇచ్చే విషయంలో నంబయ్య గారి సలహాలు కీలకమైన పాత్ర పోషించాయి. అంతర్గత రహదారుల విస్తరణ,మురికి కాలువల నిర్మాణాల్లో ఎందరి తోనో విభేదించి ప్రజా సౌకర్యార్థం అభివృద్ధి పనుల కోసం అధికారులకు తనవంతు భాగ స్వామ్యం అందించేవాడు. వారి సూచించి నిర్మిం చిన రహదారులను పరిశీలిస్తే.. వీక్లీ మార్కెట్ రోడ్డు,మంకమ్మతోట పాత లేబర్ అడ్డా నుండి సెయింట్ అల్ఫోన్స్ పాఠశాల రోడ్డు, సుభాష్ నగర్ ఎస్సీ హాస్టల్ నుండి కిసాన్ నగర్ రైల్వే స్టేషన్ రోడ్డు,సంతోషిమాత ఆలయం నుండి లేబర్ అడ్డా రోడ్డు,విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం నుండి శివ టాకీస్ రోడ్డు,భగత్ నగర్ చౌరస్తా నుండి రామ చంద్రా పూర్ పెద్దమ్మ గుడి రోడ్డు,ఓల్డ్ డిఐజి బంగ్లా నుండి కార్పెంటర్ అసోసియేషన్ రోడ్డు, జ్యోతినగర్ కుర్మవాడ రోడ్డు,టూటౌన్ పోలీస్ స్టేషన్ వెనుక గల ప్రధాన మురికి కాలువతో పాటు మంకమ్మతోట,పోచమ్మ వాడ, రాం నగర్,ఖార్ఖాన గడ్డ,జ్యోతినగర్,అంబేద్కర్ నగర్,బుట్టి రాజారాం కాలనీ,సాయి నగర్,లోని ముఖ్యమైన మురికికాలువలు, ఎస్సారర్ కళాశాల రిజర్వాయర్ నుండి అరెపల్లి రోడ్డు,విద్యానగర్, చైతన్యపురి,హిందుపురి కాలనీలకు పైపులైన్లు ఇలా ఎన్నో నాణ్యమైన నిర్మాణాలతో కరీంనగర్ ప్రగతిలో నంబయ్య గారి నేర్పరితనం, భాగస్వామ్యం ఎంతో కీలకంగా పనిచేసింది

**సామాజిక,ఆధ్యాత్మిక సేవలో..**

ప్రస్తుత జ్యోతినగర్ ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకున్న నంబయ్య గారు అక్కడున్న ప్రభుత్వ సారా దుకాణాను వ్యతికించి అక్కడున్న పెద్ద మనుషులతో కలిసి ప్రాంతానికి జ్యోతినగర్ గా నామకరణం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అక్కడి ప్రాంత వయోజనులకు రాత్రి పూట పాఠశాల నడిపే వారు. దీనితో పాటు ఎంతో మంది పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఆధ్యాత్మిక పరమైన బాధ్యతలో భాగంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి లోని శ్రీ శబరిమాతా వారి పరిచయం వారిని ఆధ్యాత్మిక సేవ వైపు నడిపిస్తూ తాడ్వాయి ఆశ్రమంలో దాదాపు నలభై ఐదేళ్ల పాటు నంబయ్య గారి సేవలు అందించడం జరిగింది. స్థానిక జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయాల ఏర్పాటు సమయంలో వీరి పాత్ర పేర్కొనదగినది. ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహృదయంగా విరాళాలు,సేవలు అందించిన నంబయ్య గారు 2017 జూలై లో ప్రభుత్వ ఉత్తరువుల మేరకు శ్రీ హనుమాన్ సంతోషిమాత ఆలయాల మొట్ట మొదటి ఛైర్మెన్ గా బాధ్యతలు కొనసాగిస్తూనే పరమపదించడం దైవాజ్ఞ. దాదాపు యాభై సంవత్సరాల వారి సేవను నగర ప్రజలతో వారికున్న అనుబంధాన్ని గుర్తిస్తూ కొత్త నంబయ్య లాంటి వారిని భావితరాల వారు స్ఫూర్తిగా తీసుకునే విధంగా అధికారులు,పాలకులు దోహద పడితే వారి సేవలకు సముచిత గౌరవం ఇచ్చినట్లు అవుతుంది.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం

# స్కేల్ ఇచ్చి సమ్మె విరమింప చేయాలి

**- సమ్మెతో విద్యాశాఖలో కుంటుపడుతున్న పనులు - డిడిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి**

**సూర్య కరీంనగర్ ప్రతినిథి**

గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీసం మినిమం స్కేల్ ఇచ్చి సమ్మెను వివాహం చేయాలని సమ్మెతో విద్యారంగ పనులు కుంటుపడుతున్నాయని డెమోక్రటిక్ ఫీచర్స్ ఫెడరేషన్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ, ఎస్ జి టి యు స్టేట్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎస్. మధుసూదన్ రావు, తెలంగాణ ఉపాధ్యాయుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 ఏళ్లు గా చాలీచాలని వేతనముతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారుగా 200 మంది ఉద్యోగులు



పనిచేస్తున్నారన్నారు. పాఠశాల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి విద్యాశాఖకు వారధిగా డీఈవో, ఎంఆర్పి కార్యాలయాల్లో, పాఠశాల కాంప్లెక్స్ లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వ నిర్వహించిన పరీక్షలు రాసి మెరిట్ సంపాదించి ఒప్పంద ఉద్యోగులుగా నియామకం పొందినట్లు గుర్తు చేశారు. అదే మెరిట్ ప్రాతిపదికన వీరికి మినిమం స్కేల్ ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

**- ఆర్థిక సహాయం అందజేత**

కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి పోలు సత్యనారాయణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం రూ. 5000/– ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర,బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత,బి రమాదేవి,ఎన్ పూర్ణిమ గౌతమి, పి.మాధవి, పి కిరణ్ జ్యోతి,ఎం స్వప్న, ఏ సునీత, పి కవిత, వై.భార్గవి,ఇ.లావణ్య,కే. సుప్రియ,కే.రజిత, జి పుష్పరాణి,కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎల్ఎండి కాలనీలో టీఎన్జీవోల సమావేశం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎల్. యం.డి కాలనీ లో గల వేంకటేశ్వర కళ్యాణ మండపం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మన్ రావు మరియు రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గం రవిందర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి , %+%.రమేష్, సరిత, రాజేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు హర్మిందర్ సింగ్ పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం లో టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సభ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పుప్పాల అశోక్ రెడ్డి, ధన లక్ష్మి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి,కె.శ్రీనివాస్, అజ్గర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, పవిత్ర,సరస్వతి, లావణ్య,నాగరాజు, లక్ష్మయ్య, రాజమల్లు కార్యవర్గ సభ్యులు,ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు. అనంతరం కార్యవర్గ సమావేశం లో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ గురించి, బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యులు స్థానం లో నూతన కార్యవర్గం నియామకం మరియు టీఎన్జీవోల సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగిందని తెలిపారు

## అసెంబ్లీలో తీర్మానం చేసి ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలి

**- మాదిగ జెఎసి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని అక్షయ గార్డెన్ లో సోమవారం మండల మాదిగ జెఎసి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. మండలం లోని అన్ని గ్రామాల మాదిగ జెఎసి కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సదర్భంగా మండల మాదిగ జెఎసి నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎబిసిడి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు జరుగుతున్నాయి. సుప్రీం కోర్టు ఆమోదం పొంది రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్ట మొదట గా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తాం అని మాట ఇచ్చారు కానీ కమిటీలు కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. ఈ రోజు నుండి జరుగుతున్న శాసన సభ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణకు తీర్మానం చేసి అమలు చేయాలని కోరారు. లేని యెడల జనవరి ఇరవై ఏడు నాడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో లక్ష డప్పులతో భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కొంత మంది పెట్టుబడి దారులు వర్గీకరణకు అడ్డుపడుతున్నారు అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు జగన్,మండల మాదిగ జెఎసి చైర్మన్ పల్లపల్లి ప్రసాద్,సభ్యులు సురుగు శ్రీను, నేరెళ్ల మహేష్, లక్ష్మీనర్సయ్య, కొత్తూరి స్వామి, బండపెల్లి అంజన్ కుమార్, కొలపూరి రమేష్, మండల మాదిగ జెఎసి నాయకులు మండలం లోని అన్ని గ్రామాల మాదిగ జెఎసి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలిచాల జగపతిరావుపై గ్రూప్ 2లో ప్రశ్నలు

**సూర్య కరీంనగర్ ప్రతినిథి**



జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత వెలిచాల జగపతి రావు పేరు మీద గ్రూప్ 2లో రెండు ప్రశ్నలు వచ్చాయి. నాలుగో పేపర్ లో 52వ ప్రశ్నగా 'ఎవరి ఆధ్వర్యంలో 'తెలంగాణ శాసన సభ్యుల ఫోరం' ఏర్పడింది అని ప్రశ్న అడిగారు. తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో 1992లో వెలిచాల జగపతిరావు కన్వీనర్ గా, జానారెడ్డి చైర్మన్ గా తెలంగాణ శాసన సభ్యుల ఫోరాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీలకు చెందిన 92 మంది ఎమ్మెల్యేల సంతకాలతో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుకు వినపతిపత్రం సమర్పించారు. అలాగే 55వ ప్రశ్నగా 'వెలిచాల జగపతి రావుకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించండి.' అనే ప్రశ్న ఇచ్చారు. 1989 లో ఆయన కరీంనగర్ లో తెలంగాణపై మూడు రోజుల సదస్సు నిర్వహించడం, దుశర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సమితి ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం ఆయనకు సంబంధించి వ్యాఖ్యల్లో సరైనవని ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్ చార్జీ వెలిచాల రాజేందర్ రావు వెల్లడించారు. 1989లో తెలంగాణ ఆవశ్యకతపై మూడు రోజుల సదస్సు నిర్వహించి మలిదశ ఉద్యమానికి తన తండ్రి అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. గ్రూప్ 2లో ప్రశ్నలు ఇవ్వడం ద్వారా తన తండ్రి త్యాగాన్ని, ఆయన పోరాట చరిత్రను ఈ తరానికి తెలియజేసినందుకు టీజీపీఎస్సీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు ఖాతా నుండి రూ 18 లక్షలు స్వాహా

**సూర్య జగిత్యాల**



పక్క ఇంటి వాడు అని నమ్మినందుకు బ్యాంకు ఖాతా నుంచి 18 లక్షలు కాజేశాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ ఘటన వెలుగు చూసింది. జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్కు చెందిన నక్క లక్ష్మణ్ అనే వ్యక్తి ఎస్సారెస్పీలో అటెండర్ ఉద్యోగం చేస్తూ 2011లో పదవీ విరమణ పొందాడు.. అప్పుడు పింఛను 20 వేలు వచ్చేది. నెల నెలా బ్యాంకుకు వెళ్లి తెచ్చుకునేవాడు. అయితే పింఛను ఈ మధ్యకాలంలో పెరిగింది. పక్క ఇంటిలో ఉంటున్న దికొండ తిరుపతి అనే యువకుడు బ్యాంకులో తన సెల్ నంబరు మార్చుకుని అతనికి వచ్చే 46 వేల పింఛను నుంచి ప్రతి నెల 26 వేలు కాజేస్తున్నట్లు ఈ మధ్యనే గుర్తించారు. బ్యాంకు స్టేట్మెంట్ చూస్తే దాదాపు ఇలా 18 లక్షలు కాజేసినట్లు తేలింది. లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించినా పట్టించుకోకపోవటంతో బాధితుడు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చాడు. తన అమాయకత్వం చూసి కాజేసినట్లు తనకు స్మార్ట్ ఫోన్ లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి నుంచి తనకు డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు.